8వ పాఠం ఆగష్టు 15-21

# క్రీస్తు యొక్క పునరుత్థానములో ఉన్న శక్తి

## సబ్బాతు మధ్యాహ్నము ఆగష్టు 15

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 15; లూకా 24:44-47; ప్రకటన 20:5,6; కొలస్స 2:12; 2తిమోతి 1:12; 1థెస్స 4:13-17.**

**కంఠతవచనం : "మరియు క్రీస్తు లేపబడకయుండిన యెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే. దేవుడు క్రీస్తును లేపెనని ఆయనను గూర్చి మేము సాక్ష్యము చెప్పియున్నాము గదా? మృతులు లేపబడని యెడల దేవుడాయనను లేపలేదు గనుక మేమును దేవుని విషయమై అబద్ధపు సాక్షులుగా అగపడుచున్నాము. మృతులు లేపబడని యెడల క్రీస్తు కూడా లేపబడలేదు. క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే. మీరింకను మీ పాపములలోనే యున్నారు" (1కొరింథి 15:14-17).**

పౌలు తాను జీవించిన కాలములో కూడ మృతుల పునరుత్థానములేదని వాదించుచున్న వారితో చర్చించడము చాలా భ్రమపుట్టించే విషయముగా ఉన్నది. ఆ దినములలో మరణము మానవ దేహమునకు ఏమి చేసెనో ప్రజలు చూసారు. మృత దేహము కొంచెము కరిగిపోయి అటు తరువాత ఎండిపోయి, ధూళిగా మారి తరువాత ఏమీ మిగలకుండా శూన్యముగా మారుట. ఈ ప్రక్రియలన్నియు ప్రజలు చూసారు. అదే సమయములో ప్రజలు మరణించి, ఆ మరణ స్థితిలో చాలా కాలం ఉండిపోవడం కూడా ప్రజలకు తెలుసు. నిజానికి ఎక్కువమందికి వారు జీవించిన కాలంకన్నా మృతులుగా ఉన్న కాలమే ఎక్కువగా ఉన్నది. ఒక మానవ దృష్టి కోణంలో మృతుల పునరుత్థానము అనునది నిజమనిపించే విధంగా లేదు. అప్పట్లోను మరియు నేడు కూడా కొందరి వైఖరిలో ఎట్టి మార్పు లేదు. అందుచేత ఆ కాలములో మృతుల పునరుత్థానము ఉందని నమ్మని రోజులలో పౌలు ఈ అంశమును గూర్చి ఆ నాటి ప్రజలతో మాట్లాడెను.

ఈ అంశము చాలా ప్రాధాన్యత సంతరించుకున్నది. యేసు గనుక మృతులలో నుండి లేచి యుండని యెడల ఆయన ఏమైయున్నాని చెప్పెనో అది కాదని నమ్మవలసి వస్తుంది. సిలువకు ఎటువంటి ప్రభావము ఉండదు మరియు మన పాపములకు ప్రాయశ్చిత్తము చెల్లించనట్లే పరిగణించవలెను. ఇక మిగిలినది నిరాశే. అయితే మన ప్రభువు మృతులలో నుండి లేచెను. పరలోకములోనికి ఎత్తబడెను. మనలను ఆయన సిద్ధపరచిన గృహాలకు తీసుకువెళ్ళుటకు ఆయన త్వరలో రానైయున్నాడు.

ఈ వారం మనము 1కొరింథి 15 మీద మన దృష్టిని కేంద్రీకరింతుము. క్రీస్తు పునరుత్థానము గూర్చి అదేమి బోధిస్తున్నదో తెలుసుకొందుము. చుట్టూ ఉన్న అన్యజనుల ప్రభావమువలన, విగ్రహారాధన ప్రపంచ దృక్పథమును బట్టి కొరింథులో కొందరు మృతుల

పునరుత్తానము లేదని ప్రకటించుట చూస్తున్నాము. అట్టి పరిస్థితులకు వ్యతిరేకముగా మన రక్షణకు ఏకైక నిరీక్షణగా క్రీస్తు పునరుత్థానమును పౌలు రూఢిపర్చాడు.

– ఆగష్టు 22, సబ్బాతు దినమున, ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **ఆగష్టు 16**

## క్రీస్తు యొక్క పునరుత్థానమును ప్రకటించుట

పౌలు సువార్తపై తన దృష్టిని కేంద్రీకరించి 1కొరింథి 15ను ఆరంభించెను. ఆయన సువార్తను గూర్చి మాట్లాడుచున్నాడు.

1. పౌలు కొరింథీయులకు సువార్తను ప్రకటించెను.
2. కొరింథీయులు సువార్తను అంగీకరించారు.
3. దానియందు వారు నిలిచియుండిరి.
4. దాని యెడల వారు రక్షింపబడిరి (1కొరింథి 15:1,2)

ఈ విధమైన ఆరంభమును చదువుట వలన అదే అధ్యాయములో ఏ ఏ విషయాలను గూర్చి తెలుసుకొనబోవుచున్నారో, మరియు క్రీస్తు యొక్క పునరుత్థానము మన రక్షణ నిమిత్తమై అవసరమైయున్నదని కూడా చూపిస్తుంది. (రోమా 10:9,10 చూడుడి) సువార్త వర్తమానమునకు క్రీస్తు యొక్క పునరుత్థానము జీవసంబంధమైనది. దానిని నమ్మనట్టి వారు క్రీస్తునందు వారి విశ్వాసమును నిరాకరించిన వారుగా పరిగణింపబడుదురు.

**1కొరింథీ 5:1-14; లూకా 24:44-47 మరియు రోమా 1:1-4 చదువుడి. ఈ వాక్యములన్నిటిలో సమానముగా ఉన్న అంశము ఏమిటి?**

1కొరింథి 15:1-4లో పౌలు యొక్క వర్తమానము యొక్క సారాంశమును సంక్షిప్తముగా ఎవరైనా కనుగొనవచ్చు. లేఖనాల ప్రకారము అనే పదజాలం ప్రత్యేకించి పాతనిబంధనలోని కొన్ని వాక్యాలకు పాతనిబంధనంతటికి సూచించవచ్చు. అయితే ఈ రెండింటిలో దేనిని సూచించినను దాని విషయములో ఏమీ మార్పుండదు. పాత నిబంధన గ్రంథములో కనిపించే దేవుని వాగ్దానాలు యేసు యొక్క మరణము, పునరుత్థానమునందు నెరవేరియున్నవి.

**1కొరింథి 15:2,11 చదవండి. ఈ రెండు వాక్యాలు నమ్మి బోధించుట అనే విషయాలను ఎందుకు ప్రక్కప్రక్కనే అమర్చెను? ఈ రెండు భావాల మధ్య ఉన్న బాంధవ్యమేమిటి?**

క్రీస్తు మరణము నుండి తిరిగి లేచెనని ప్రకటించే వారందరూ మొదటగా ఆయన పునరుత్థానము చారిత్రాత్మక సంఘటన అని నమ్మాలి. ఈ సందర్భముగా 1కొరింథి 15:5-8 ప్రాముఖ్యమైన పాత్రను నూతన నిబంధనలో పోషిస్తుంది. క్రీస్తు పునరుత్థానము తరువాత లెక్కలేనంత మంది ఆయనను చూచిరి. చూచిన వారిలో అనేకులు పౌలు ఈ పత్రిక వ్రాసిన కాలము నాటికి ఇంకను బ్రతికేయున్నారని (1కొరింథి 15:6) ఈ వర్తమానము బలమైన పరిశుద్ధ లేఖనాల ఆధారమును సమకూర్చుచున్నది.

మీ అంతట మీరు వెళ్ళి వారేమి చూసారో అడిగి తెలుసుకొనుడని పౌలు చెప్పాడు. క్రీస్తు పునరుత్థాన యదార్ధతలో పౌలుకున్న నమ్మకమును ఇది చూపిస్తుంది.

ఆ ప్రజలు వారి కంటితో చూచిన దానికి ప్రత్యక్ష సాక్షులు. వారు ఏమై ఉంటారని

యేసు చెప్పెనో అది నెర వేరింది. అనగా ఈ సంగతులకు మీరే సాక్షులు (లూకా 24:48)..

**క్రీస్తు పునరుత్థానములో నమ్మక ముంచుటకు మనకున్న కారణాలేమిటి? కొన్ని విషయాలనగా అవి లౌకికమైనవే కావచ్చు లేక పరిశుద్ధమైనవే కావచ్చు, మనంతట మనము చూడకపోయినా నమ్ముచున్న విషయాలేమిటి?**

**సోమవారం** **ఆగష్టు 17**

## పునరుత్థానుడైన క్రీస్తు మన ఏకైక నిరీక్షణ

1కొరింథి 15:9-19లో క్రీస్తు యొక్క పునరుత్థానమును ఒప్పుకొనకపోతే వచ్చే పర్యవసానములు చాలా తీవ్రముగాను, భయమును పుట్టించేవిగాను ఉండునని పౌలు వివరించాడు. ఈ పునరుత్థానములేని యెడల విశ్వాసులకు ప్రస్తుత కాలములోను భవిష్యత్తులో కూడా ఎటువంటి నిరీక్షణ ఉండదు.

**1 కొరింథి 15:9-19 చదువుడి. క్రీస్తు గనుక మృతులలో నుండి లేచి యుండని యెడల మనము దేనిని పోగొట్టుకొందుము?**

పురాతన కాలపు విగ్రహారాధికులు లేక అన్యమతస్థులు ఎక్కువమంది గ్రీకు దేశానికి చెందినవారు. మనిషిలో దేహము మరియు ఆత్మ అనే రెండు విషయాలుంటాయని ద్వైతవాదమును నమ్మేవారు. పునరుత్థానమునందు నమ్మికయుంచలేదు. (వారి నమ్మకము ప్రకారము మరణ సమయములో ఆత్మ దేహమును విడిచి పెట్టి మరణించిన ఆత్మలు ఉనికిలో ఉండే చోటికి ఎగిరి వెళ్ళిపోతుందని నమ్మేవారు) ఇటువంటి నేపథ్యములో 1కొరింథి 15:12-19లో ఈ వాక్యాలు వ్రాస్తూ "ఏమిటి? మీలో కొందరు మృతుల పునరుత్థానము లేదని ఎట్లు చెప్పుచున్నారు? అని దిగ్భ్రాంతి చెందుతూ అలంకార పూరితముగా వారిని పౌలు ప్రశ్నించెను? (1కొరింథి 15:12) యేసు పునరుత్థానుడయ్యెనని ఎంతోమంది తమ కన్నులారా చూచిన సాక్షులు ఉండగా కొందరు పునరుత్థానమందు నమ్మకముంచకపోవడం అంటే, అది పౌలుకు ఊహించడానికి నమ్మశక్యముగా ఉన్నది. (1కొరింథీ 15:5-8). దానికంటే విచారకరమైన విషయమేమంటే, ఒక ప్రక్క పునరుత్థానమున్నదని నమ్మకుండానే వారు ఇంకను పాపములో జీవిస్తూనే అబద్ధము మీద వారి నిరీక్షణను నిర్మించుకుంటున్నారు.

పౌలు ఈవిధముగా మాట్లాడెను. నిజానికి మృతులకు పునరుత్థానము లేని యెడల 1. క్రీస్తు మృతులలో నుండి లేవలేదని అర్థము. (1కొరింథి 15:13, 16) 2. మనము చేయుచున్న బోధంతా శూన్యము. (1కొరింథి 15:14) 3. మన విశ్వాసము కూడా శూన్యముతో సమానము (1కొరింథి 15:14). 4. మనము అబద్ద సాక్షులుగా పరిగణింపబడుదుము (1కొరింథి 15:15) 5. మన విశ్వాసము నిరర్ధకమైనది (1కొరింథి 15:17) 6. మనమింకను పాపములలోనే ఉన్నాము (1కొరింథి 15:17) 7. ఇప్పటికే మరణించిన వారు ఇకలేరు (1కొరింథి 15:18).

పునరుత్థానము అనే అంశములేకుండా బోధించుట, విశ్వాసము కలిగియుండుట అంతా నిరర్ధకం (1కొరింథి 15:14) "ఎమ్టి" అనగా ఖాళీ లేక నిరర్ధకం అనే మాటకు గ్రీకు భాషలో 'కినోస్' అనే పదము వాడబడెను. ఆ పదమునకు ఇదొక మంచి తర్జుమా అయినప్పటికి దానికి చాలా విశాలమైన భావమున్నది. 'కినోస్' ఖాళీ అనగా పునరుత్థానములోపించి నందున ఖాళీయా లేక దానివలన ఫలితమేమిలేదని ఖాళీయా? లేక దానికి లక్ష్యము లేదని ఖాళీయా లేక వ్యర్థమైనదా?

“కినోస్” కి ఎట్టి భావమున్నా పునరుత్థానము లేదని చెప్పే విషయములో విశ్వాసమును కలిగి యుండుట నిష్ఫలమైనదని చిత్రీకరించబడినది. దానికి గ్రీకు పదము “మటయోస్” (1కొరింథి 15:17) “మటాయోస్” “కినోస్” ఈ రెండింటి మధ్య తేడా లేకున్నా, వాటి అర్థమేమంటే, యేసు సజీవుడుగా లేనిచో విశ్వాసము ఫలితములేని భ్రమ వంటిది. మన పాపాలకు క్షమాపణ అనునది లేదని అర్థము. (1కొరింథి 15:17) క్రీస్తు లేచియుండనిచో అందరము ఇప్పుడు అబద్ధ సాక్షులము, మోసము చేయుచున్నవారము మరియు మోసపడుచున్నవారము (1కొరింథీ 15:15).

**మరణించిన మనిషి వెంటనే పరలోకానికి లేక నరకానికి వెళ్తే 1కొరింథి 15 యొక్క అర్థమేమి? అందుచే నిద్రించుచున్నారనే బోధను అర్థం చేసుకొనుట చాలా ప్రాముఖ్యం?**

## మంగళవారం ఆగష్టు 18

## ప్రథమ ఫలముగా క్రీస్తు

యేసు సజీవుడుగా లేనిచో భవిష్యత్తును గురించి ఎదురు చూడటం కేవలం ఒక భ్రాంతి మాత్రమే అవుతుంది (1కొరింథి 15:12-19) నిజానికి క్రీస్తు మృతులలో నుండి లేపబడియున్నాడు (1కొరింథి 15:20) క్రీస్తు యొక్క పునరుత్థానము ఒక చారిత్రక సంఘటన. కావున క్రీస్తునందు మృతులు ఆయన వచ్చినపుడు లేపబడుదురని నమ్మకముగా చెప్పవచ్చు (1కొరింథి 15:20-23).

**1కొరింథి 15:20-23 చదువుడి. “యేసు ప్రథమ ఫలము” అనగా అర్థమేమిటి?**

పాపముతో కూడిన ప్రస్తుత యుగము యొక్క అంతము క్రీస్తునందు మృతులైన వారు దేహములతో లేపబడుటతో అంతమగును (1కొరింథి 15:22,23; ప్రకటన 20:56) కడపటి ఆదాముగా క్రీస్తు చివరిగా దేవుని రాజ్యమును తిరిగి తండ్రికి అప్పగించుట ద్వారా ఈ లోకమును తిరిగి ఆయన తండ్రి పాలన క్రిందికి తీసుకురాబడును (1కొరింథి 15:25-28) క్రీస్తు తనను తాను దేవునికి అప్పగించుకొని ఆయనకు లోబడును. (1కొరింథి 15:28) ఈ విషయాన్ని అర్థము చేసుకోవాలి. ఆదాము, క్రీస్తు వీరిరువురు ఒకరి కొరకు ఒకరు బాంధవ్యములో ఉన్నారు. విమోచన ప్రణాళికలో కడపటి ఆదాముగా (1కొరింథి 15:45) యేసు తనను తాను పరిపూర్ణముగా తండ్రి యొక్క చిత్తమునకు అప్పగించుకొనెను. ఈ విషయంలో మొదటి ఆదాము అపజయము పొందాడు. కడపటి ఆదాముగా క్రీస్తు విజయశీలుడయ్యెను.

1కొరింథి 15:29, 15:29-34లో క్రీస్తు పునరుత్తానమును ఒప్పుకొనని వారి యొక్క వెఱ్ఱితనమును గూర్చి పౌలు తన తలంపులను తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొనెను. బాప్తిస్మమును నిదర్శనముగా తీసుకొని క్రీస్తు యొక్క మరణములోను, పునరుత్తానములోను విశ్వాసి ఏవిధముగా ఐక్యపర్చబడతాడో అనే విషయాన్ని ఉదాహరణగా పౌలు ఉపయోగించాడు (రోమా 6:3,4; కొలస్స 2:12) అందుచేత పునరుత్తానమనే యదార్థమును ఒప్పుకొనకపోవుట వలన అర్థమేమి ఉండదని చెప్పెను. అయితే ఇక్కడ ‘మృతుల కొరకై బాప్తిస్మము పొందుట’ అని చెప్పే శైలిని గూర్చి పౌలు ఉద్దేశమేమిటో గ్రహించుట కొంచెము కష్టమైన విషయమే (1కొరింథి 15:29).

"దీనిని గూర్చి అనగా 1కొరింథీ 15:29 వేర్వేరు సూచనలు ఇవ్వబడెను. దీనిని వివరించుటకు కొంతమంది ప్రియులు మరణించినప్పటికి, వీరు బాప్తిస్మము తీసుకొననందున వారు తిరిగి లేచినపుడు వారిని కలుసుకొనుటకు వీలుగా వీరు బాప్తిస్మము తీసుకోవాలనే తీర్మానమైయుంటుంది. లేక క్రీస్తునందు నిద్రించిన వారి ప్రియులు మాదిరికరమైన జీవితాలను జీవించినందున వారి మాదిరికి ప్రతిగా వీరు బాప్తిస్మము తీసుకొని యుండవచ్చును. దీనిని బట్టి చూస్తే, వీరి క్రియలు బాప్తిస్మము లేకుండా మరణించి యుంటే వారికొరకు వీరి స్థానములో బాప్తిస్మము తీసుకొనుట కాదు గాని మరణించిన వారి వలన వీరి బాప్తిస్మము తీసుకొని ఉంటారు"– కార్లు పి కోసార్టు కొరింథి ఆంద్రూస్ బైబిలు కామెంటరీ, నూతన నిబంధన (జెరీయిన్ స్ప్రింగ్సు ఎమ్ఐ, ఆంద్రూస్ యూనివర్సిటీ ప్రెస్ 2022) పుట 1652.

రెండవ విషయము పునరుత్థానము లేని యెడల, మరణమును గురించి కష్టాలలో పడుట అనవసరము (1కొరింథి 15:30–32) దానికి బదులు ఈ లోకము అందించే సంతోషమునందు ఆనందించుట మేలనే తలంపు ఇందులో ఉండొచ్చు (1కొరింథి 15:32).

**2తిమోతి 1:12లో పౌలు మాటలను గూర్చి స్పందించుడి. ఆయన తన భవిష్యత్తును గూర్చి అంత ధీమాగా ఎట్లుండగల్గెను? మనమెట్లుండగలము?**

**బుధవారం** **ఆగష్టు 19**

## పునరుత్థానము చెందిన శరీరము

1కొరింథి 15:35–39లో పౌలు పునరుత్థానము చెందిన శరీరమును గురించి క్లుప్తముగా మాట్లాడుచున్నాడు. ఈ విభాగములో వాదన నిమిత్తము పౌలు రెండు ప్రశ్నలను ముందుకు తీసుకొనివచ్చెను. ఏవిధముగా మృతులు లేచెదరు? వారు ఎటువంటి శరీరముతో వత్తురు. (1కొరింథి 15:35) ఈ ప్రశ్నలకు జవాబులు 1కొరింథి 15:36–49లో ఇవ్వబడెను.

**1 కొరింథి 15:36–41 చదువుడి. ఈ వాక్యములు 1కొరింథి 15–35లో ఉన్న ప్రశ్నలకు జవాబు ఏవిధముగా ఇవ్వబడెను?**

పునరుత్థానము లో ఏమి సంభవిస్తుందనే విషయమును పౌలు రచనలను చదువువారు అర్థము చేసుకొనుటకు వీలుగా ఆయన మూడు సాదృశ్యములను లేక పోలికలను ఉపయోగించెను.

**మొదటి సాదృశ్యము :** 1కొరింథి15:36–38 ప్రకారము శరీరము ఒక విత్తనము వంటిది. ఆ విత్తనము ముందుగా మరణించవలెను (లేక విత్తనముగా ఉండకూడదు) ఆశ్చర్యకరముగా చిన్న మొక్కవలె ఏర్పడాలి. ఇక్కడ బోధించుచున్న విషయము చాలా స్పష్టముగా ఉండాలి. పునరుత్థానము అనునది దేవుడు చేసే ఒక అద్భుతము.

**రెండవ సాదృశ్యము :** శరీరములకు సంబంధించిన సాదృశ్యము 1కొరింథి 15:39,40 ఈ లోకములో జంతువులకు వేర్వేరు శరీరములను అనుగ్రహించెను. దేవుడిచ్చిన ఈ శరీరములు మనము జీవిస్తున్న వాతావరణమునకు అనుకూలముగా ఉన్న శరీరములై యున్నవి. ఆ విధముగానే పరలోకమునకు అనుకూలమైనవిగా మన శరీరాలు ఉండబోవుచున్నవి. ఈ భావము ఒక మెట్టు ముందుకు తీసుకువెళ్ళి ఒక **మూడవ**

**సాదృశ్యమునకు** నడిపించింది, అదేమనగా, మహిమ శరీరము కలిగి యుందుము (1కొరింథి 15:40,41) ఈ నూతన శరీరముగా ముందుగా పొందిన మన భూసంబంధమైన, పతనమైన శరీరమును మించి మహిమ శరీరముగా ఉండబోవుచున్నది.

ప్రస్తుతము మనకున్న భూసంబంధమైన శరీరమునకు, పునరుత్థానము చెందిన శరీరమునకు మధ్యనున్న తేడాలను 4 విధాలుగా చూడబోతున్నాము. మనకివ్వబడిన శరీరము ఈ భూమికి సంబంధించెడిది, నశించి పోయేది, బలహీనమైనది, ప్రకృతికి సంబంధించినది, దీనికి బదులుగా పొందబోయే శరీరము పరలోక సంబంధమైనది. నశించిపోనిది. శక్తివంతమైనది, ఆత్మీయమైనది (1కొరింథి 15:40-44). అంత మాత్రాన ఈ రెండు శరీరముల మధ్య నిరంతరత అనునది లేదని కాదు దీని అర్ధము. పౌలుకిక్కడ "సోమా" శరీరము అనే గ్రీకు పదమును పాతి పెట్టబడిన శరీరానికిని పునరుత్థానము చెందిన శరీరానికి ఉపయోగించుట వలన నిరంతరతను చూపిస్తుంది. అదే సమయములో వ్యతిరిక్తతను చూపిస్తున్న నాలుగు విషయాలు నిరంతరతను చూపుటలేదు. ఆవిధముగా చూచినపుడు, నూతనముగా పొందబోయే శరీరాలు ఇపుడు మనము కలిగియున్న పాత శరీరాలు ఈ రెండు కూడా సమానమైనవి కాదని తెలుస్తుంది. (అందునిమిత్తమై దేవునికి వందనాలు).

పౌలు "ఆత్మీయమైన" అనే పదమును ప్రయోజనము కాని విషయాలకు సంబంధమును జత చేయుట లేదు. వేరొకచోట పౌలు ఇట్లా చెప్పెను. "ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపముగల దానిగా మార్చును". (ఫిలిప్పి 3:21) నిజమైన శరీరాన్ని దేవుడనుగ్రహించును. అవి నశించవు. జబ్బు పడవు. మరణించవు. ఇట్టి జీవితము ఊహించుట కష్టమే. కాని అది దేవుని వాగ్దానమైయుండి.

**మన శరీరాలు పరిపూర్ణ స్థితికి మార్చబడును. మన భౌతిక శరీరమును చూచి ఏవిధంగా ఆదరణ పొందుదుము?**

## గురువారం ఆగష్టు 20

## మరణముపై అంతిమ విజయం

**1కొరింథి 15:54-57 చదువుడి. మరణముపై మన తుది విజయమును గూర్చి ఈ వాక్యాలు ఏమి చెప్పుచున్నవి?**

పౌలు 1 కొరింథి 15లోని చివరి భాగములోని కొన్ని వాక్యములతో ఆరంభించి, చమత్కార ధోరణిలో ఈలాగున పలికెను. "రక్త మాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరవు" (1కొరింథి 15:50) అనేకమంది బైబిలును చదివే వారు ఈ వాక్యమును ఆధారము చేసుకొని పరలోకములో దేహములు లేని లేక నిరాకారమైన స్థితిలో ఉంటారని పౌలు ఉద్దేశమని చెపుతారు. అయితే ఇక్కడ సందర్భము వేరు. ఈ వాక్యము వేరుగా వివరిస్తుంది. (1కొరింథి 15:50)లో ఉన్న సాదృశ్యము ఏమి చెప్పుచున్నదంటే రక్తము, మాంసము అవినీతికి సమాంతరముగా ఉన్నట్లు, దేవుని రాజ్యము ఎన్నటికిని చెడిపోని వానికి సమాంతరముగా ఉన్నది. (1కొరింథి 15:42-49)లో ఏవిధముగా సంభవించినదో ఇక్కడ కూడా పౌలు ఈ

శరీరమునకు పునరుత్థానమైన శరీరమునకు ఉన్న తేడాను గూర్చి మాట్లాడుచున్నాడు. భూస్థాపితము చేయబడిన ఈ శరీరము అవినీతికి మరియు చావుకు లోనైనది. ఇది అట్లుండగ పునరుత్థానమైన శరీరము అవినీతికి మరణమునకు చోటివ్వదు (1కొరింథి 15:50,53,54) అతి సామాన్యముగా చెప్పే విషయమేమంటే మన ఈ శరీరములు పరలోకమును పొందగోరిన యెడల సమూలముగా మార్పు లేక రూపాంతరీకరణము చెందవలెను.

క్లుప్తముగా చెప్పవలసి వస్తే పౌలు అవినీతితో నిండి, మరణించవలసిన ఈ శరీరము మన పాపపు స్వభావమును సూచిస్తుంది. యూదుల రచనలో రక్తము మరియు మాంసము అనే పద జాలము పతనమైన మానవ జాతిని సూచిస్తుంది. అందుచేతనే మన శరీరాలు సమూలముగా మార్పు చెందాలి లేక రూపాంతరీకరణ చెందాలి. యేసు తిరిగి వచ్చినపుడు మన శరీరములో ఉన్న అసంపూర్ణతలన్నియు శుద్ధి చేయబడును.

మన పాపపు స్వభావము తీసివేయబడినపుడు మాత్రమే (1కొరింథి 15:54) మనము మహిమపరచే అనుభవమును పొందుదుము (1కొరింథి 15:51-53; 1థెస్సలో 4:13-17) "విజయమందు మరణము మ్రింగి వేయబడెను". (1కొరింథి 15:54) అనే ప్రకటన నెరవేరును. అప్పుడు ధైర్యముగాను మరియు తీవ్రమైన కంఠముతో ఈ పాట పాడుదుము. ఓ మరణమా నీ విజయమెక్కడ, ఓ మరణమా నీ ముల్లెక్కడ (1కొరింథి 15:55) ఇవన్నియు క్రీస్తు యొక్క రెండవ రాకడలో సంభవించును (1కొరింథి 15:51,52).

దీనిని గూర్చి ఆలోచించుడి; మరణములో మన నేత్రములను మూసివేయుదుము. అటు తరువాత మనము అనుభవపూర్వకముగా తెలుసుకొనేదేమిటంటే యేసు రాకడ వచ్చినపుడు మనలను మృతులలో నుండి లేపును. ఎపుడు విశ్వాసి మరణించాడో కొన్ని వేల సంవత్సరాల పూర్వము కావచ్చు. ఒక్క క్షణములో రెప్పపాటులో వారు సజీవులుగా చేయబడుదురు. కడబూర మ్రోగగానే మన మందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును. అపుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు (1కొరింథి 15:52).

**ఎంత త్వరగా కాలము మన ముందే గతించిపోవుచున్నదని ఎవరు చింతించుట లేదు. మన సొంత అనుభవంలో యేసు వచ్చుట చూతుము. బహుశ ఆయన వచ్చినపుడు "అవును ప్రభువా నీవు అన్నట్లే త్వరగా వచ్చావు" అని ఆయన రాకడను చూచి అందుమేమో! క్రీస్తు రాకడ ఆలస్యమవుతుందనుకునే వారికి ఈ తలంపు ఎట్లు సహాయపడును?**

## శుక్రవారం ఆగష్టు 21

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, 'మహా సంఘర్షణ" నుండి "దేవుని ప్రజలు విడుదల పొందితిరి" పుటలు 635-652 చదువుడి.

"క్రీస్తు యొక్క దైవత్వమును బట్టి ఆయనను నమ్మిన వారికి నిత్యజీవము వాగ్దానము చేయబడెను. యేసు ఈలాగు చెప్పెను. నాయందు నమ్మకముంచినవారు మరణించినను జీవించెదరు. ఎవరు సజీవులైయుండి నాయందు నమ్మకముంతురో వారెన్నటికి చావరు.

మీరు నన్ను నమ్ముచున్నారా? క్రీస్తు ఆయన రాకడ సమయములోనికి చూస్తున్నాడు. నీతిమంతులుగా మరణించినవారు అవినీతిలేనివారుగా లేచెదరు. అదే సమయములో సజీవులుగా ఉన్న నీతిమంతులు మరణమును చూడకుండానే పరలోకానికి ఎత్తబడుదురు. మరణించిన లాజరును తిరిగి లేపిన అద్భుత కార్యమును క్రీస్తు చేయగా, లాజరు నీతిమంతులుగా మరణించినవారికి ప్రాతినిధ్యము వహించును" –ఎలెన్ జి వైట్, యుగయుగాల ఆకాంక్ష, పుట 530

నిద్రించుచున్న భక్తులను మృతులలో నుండి సజీవులుగా లేచి రండని దేవుని కుమారుడు పిలువగా భూమి కంపించును. ఆయన పిలుపుకు వారు స్పందించారు. మహిమ వస్త్రములు ధరించుకొనిన వారై అక్షయతను పొందిన వారై ఏడుస్తూ! మరణముపైన, సమాధిపైన విజయమును సాధించినవారై; "ఓ మరణమా నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ?" ఓ సమాధీ నీ విజయమెక్కడ? అని కేకలు వేయుదురు. 1కొరింథి 15:55 చూడుడి. అంతట సజీవులుగా ఉన్న భక్తులు మృతులలో నుండి లేపబడిన భక్తులు అందరు కలిసి విజయోత్సవములో వారి స్వరములు కలిపి దేవునిని మహిమపరతురు. సమాధులలోనికి రోగములు గుర్తులతో వెళ్ళిన శరీరములు శాశ్వత ఆరోగ్యముతోను శక్తితోను బలముతోను లేపబడుదురు. సజీవులుగా ఉన్న భక్తులు తృటిలో మార్పు చెందుదురు. కనురెప్ప పాటున అందరూ కలుసుకొని మధ్యాకాశములో ప్రభువును కలుసుకొందురు. అదెంతో మహిమాన్వితమైన కలయిక. స్నేహితులను మరణము వేరు చేయగా, ఇక ఎన్నటికి వీడిపోని విధముగా కలుసుకొందురు. ఎలెన్ జి వైట్, విమోచన వృత్తాంతము, పుటలు 411, 412.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. క్రీస్తు యొక్క పునరుత్థానమునకు సాక్ష్యముగా ఉన్న వారిని గూర్చి ఆలోచించుడి (అపొ.కా. 1:22; అపొ.కా. 2:32; అపొ.కా. 3:15; అపొ.కా. 4:33; అపొ.కా. 5:30–32) ఇది సంభవించిన 2 వేల సంవత్సరముల తరువాత ఏవిధంగా మనమాయనకు సాక్షులుగా ఉండగలము?
2. క్రీస్తు పునరుత్థానము సువార్త వర్తమానములో ఆంతరంగిక భావమైయుంది. (1కొరింథి 15:1–4) పునరుత్థానములేకుండా క్రీస్తు మరణము గూర్చి బోధించుట అసందర్భమైనది. (1కొరింథి 15:14) క్రీస్తు పునరుత్థానములో శక్తి వున్నది. దానికి మీ జవాబేమిటి?
3. పౌలు అడిగిన ప్రశ్నకు, మరణించిన వారు సజీవులుగా లేపబడడము జరగని యెడల తినుచూ త్రాగుచూ రేపటి దినాన మరణించినచో ఏమి ప్రయోజనము (1కొరింథి 15:52) అని చెప్పుటలో ఉన్న విషయమేమిటి?
4. మీ తరగతిలో మృతుల స్థితిని గూర్చి చర్చించుడి.

❋✶❋